بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ      نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ      وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 08.11.2019 (Telugu)**

## తహ్రీకె జదీద్ (86వ) నూతన వార్షిక ఆరంభ శుభ ప్రకటన

## అహ్మదీయుల ధన త్యాగమును తెలియజేయు విశ్వాసభరిత సంఘటనల ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.11.2019 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం అల్‌బఖరహ్ అధ్యాయపు 273వ సూక్తిని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ పఠించారు.

لَیۡسَ عَلَیۡکَ ہُدٰىہُمۡ وَلٰکِنَّ اللّٰہَ یَہۡدِیۡ مَنۡ یَّشَآءُ ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ خَیۡرٍ فَلِاَنۡفُسِکُمۡ ؕ وَمَا
تُنۡفِقُوۡنَ اِلَّا ابۡتِغَآءَ وَجۡہِ اللّٰہِ ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ خَیۡرٍ یُّوَفَّ اِلَیۡکُمۡ وَاَنۡتُمۡ لَا تُظۡلَمُوۡنَ ۝

దీని అనువాదమిట్లు గలదు. సన్మార్గమును వారు అనుసరించినట్లు చేయుట నీ బాధ్యత కాదు. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రులైన వారికి మార్గదర్శనము చేయును. మీ సంపదలో ఉత్తమమైన భాగమును అల్లాహ్ అభిమానమును సంపాదించుటకు వినియోగింపుము. మీరు వినియోగించినదంతయు మీకు సంపూర్ణముగా తిరిగి లభించును. మీకు అన్యాయము జరుగదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒకరికి సన్మార్గము చూపవచ్చును. కాని సన్మార్గముపై నడిపించలేమనే విషయము ఈ సూక్తితో స్పష్టమగుతుంది. ఈ పనిని అల్లాహ్ తఆలా తనకు కేటాయించుకున్నాడు. మానవుడు అల్లాహ్ తఆలా వైపు పయణించుటకు కృషి చేస్తూ, తోడుగా దుఆ కూడ చేసినచో అల్లాహ్ తఆలా కూడ కనికరించి లక్ష్యమునకు చేర్చును. కావున ఇందుకు సన్మార్గము తర్వాత దుఆ చేస్తుండవలెను. శుభకరమైన అంతము కొరకు అతని అనుగ్రహమును సైతం యాచించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సూక్తిలో అల్లాహ్ తఆలా వివరించిన రెండవ విషయమేమనగా మంచి ధనములో నుండి మీరు ఖర్చు చేయునది మీ మంచికే ఉపయోగపడును. సదుద్దేశముతో అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినది వేలాది రెట్లు అధికంగా తిరిగి లభించును, లభిస్తుంది. ఏ విధంగా మేము అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినామో అనంతరం అల్లాహ్ తఆలా ఏ విధంగా పెంచి ప్రసాదించినాడో అని తమ తమ అనుభవములు అహ్మదీయులు వ్రాస్తుంటారు. నేను ఋణము వుంచుకోను, మీరు నా ప్రీతిని పొందుటకు తమ పవిత్ర ధనములో నుండి నేను ఆదేశించినందున ఖర్చు చేసినప్పుడు నేను తిరిగి మీకు ఇచ్చెదను. కాని పవిత్ర ధనమనే నిబంధన గలదు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ అల్లాహ్ తఆలా శుభములను పొందువారు, అల్లాహ్ తఆలా తెలిపిన ఈ విషయములో అనుభవజ్ఞులు, అవగాహన కలిగి వున్న వేలాది, లక్షలాది అహ్మదీయులున్నారు. వీరిలోని కొందరి సంఘటనలను నేను ప్రస్తావింతును. త్యాగముల ఈ దృశ్యములను మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలము నుండి చూస్తున్నాము.

సీరాలియోన్‌లోని లోన్సో రీజన్ నుండి ఒక ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. క్రొత్తగా బైఅత్ చేసిన ఒక సభ్యులు కుమారా గారున్నారు. తహ్రీకె జదీద్ పరిచయం చేయించి చందాల శుభముల గురించి వారికి తెలిపినప్పుడు ఆ క్రొత్త అహ్మదీ చందా ఆమ్‌తో పాటు తహ్రీకె జదీద్ చందా కూడ చెల్లించిరి. వారి వద్ద వున్న కొద్ది పాటి రూపాయలతో వారు తమ కుటుంబము కొరకు బియ్యం కొనుగోలు చేయదలిచిరి. కాని వారు ఆ నగదును కూడ తహ్రీకె జదీద్‌లో చెల్లించారు. తర్వాత తిరిగి వచ్చి వారిట్లనిరి. నేను తహ్రీకె జదీద్ చందా చెల్లించిన మరుసటి రోజు నాతో కంపనీ వారిట్లనిరి. మేము నీ విభాగమును మార్చివేశాము. క్రొత్త విభాగములో వేతనము రెట్టింపైనది. ఇంకా ఇతర

ప్రయోజనాలు కూడ ఎక్కువగానే వున్నాయి. చందా వలన కలిగే ఏ శుభములను నేను విన్నానో ఆయా శుభములను నేను స్వయంగా తిలకించాను. కావున ఇక ముందు నేను ప్రతి నెల చందా ఆమ్‌తో పాటు తహ్రీకె జదీద్ చందా కూడ చెల్లింతును.

సీరాలియోన్‌లోని రీజన్ పోర్ట్‌లోకో ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక గ్రామములో ముహమ్మద్ గారనే ఒక అహ్మదీయులున్నారు. తహ్రీకె జదీద్‌లో వారు వ్రాయించిన చందా చెల్లించలేక పోయిరి. సంవత్సర ముగింపులో వారిట్లనిరి. నా వద్ద కొన్ని కప్పుల బియ్యం తప్ప ఏమియును లేవు. కావున వారు ఆ బియ్యం విక్రయించి చందా చెల్లించిరి. అనంతరం వారిట్లు తెలిపిరి. ఒక నా దూరపు బంధువు మరుసటి రోజే ఒక బస్త బియ్యంతో పాటు కొంత నగదు నాకు పంపించెను. వారిట్లు తెలిపిరి. నేను కొన్ని కప్పుల బియ్యం అల్లాహ్ తఆలా మార్గములో చెల్లించినందున అల్లాహ్ తఆలా ప్రతిఫలముగా వంద కిలోల బియ్యంతో పాటు కొంత నగదు కూడ అందించెను.

అల్లాహ్ తఆలా తనతో ఎలా వ్యవహరించాడో, ఎలా తన విశ్వాసము పెరిగినదో తెలుపుచు ఇంగ్లాండ్‌లోని ఒక మహిళ ఇలా తెలిపారు. నేను తహ్రీకె జదీద్ చందా చెల్లించితిని. అనంతరం మన టార్గెట్ పూర్తి చేయుటకు మరి కొంత నగదు అవసరమున్నదని స్థానిక మహిలా సదర్ గారు నాకు సమాచారమందించిరి. కావున నా వద్ద వున్న నగదు మొత్తం నేను చందాలో చెల్లించితిని. మరుసటి రోజు నేను నా బ్యాంక్ ఖాతా చూసి ఆశర్యానికి లోనైతిని. ఎందుకనగా నేను చెల్లించిన దాని కంటే నాలుగు రెట్లు ఎక్కువ నగదు నా ఖాతాలో వచ్చి చేరెను. అది లభించే ఆశ సైతం నాకు లేకుండెను.

బోర్కినాఫాసు అమీర్ గారిట్లు వ్రాసిరి. కోలోలో ఒక సభ్యులు సావాడు గారున్నారు. తహ్రీకె జదీద్ చందాలో ప్రతి నెల వంద రూ॥ ఫ్రాన్క్ చెల్లించేవారు. వారికి ఒక సారి ఎవరో మూడు మేకలు కానుకగా ఇచ్చిరి. వాటిలోని ఒక దానిని వారు తహ్రీకె జదీద్‌నకు అందించిరి. రెండింటిని తమ కొరకు వుంచుకొనిరి. వారి జీవాలలో అల్లాహ్ తఆలా ఎంత శుభము కలిగించాడనగా ఇప్పుడు వారు ఒక గుంపు మేకలకు యజమానులైరి. ఇప్పుడు వంద రూ॥ ఫ్రాన్క్ బదులు ప్రతి నెల వెయ్యి రూ॥లు తహ్రీకె జదీద్‌లో చందా చెలిస్తున్నారు.

ఇండియా నుండి తహ్రీకె జదీద్ ఇన్స్‌పెక్టర్ ఇబ్రాహీమ్ గారిట్లు వ్రాసిరి. గుల్బర్గాలో ఒక యువకునికి బెంగళూరులో నెలకు 20 వేల రూ॥ల ఉద్యోగము లభించినది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఉపదేశమైన ప్రామాణిక త్యాగము అనగా జీతములోని అర్ధ భాగము త్యాగము చేయుట గురించి ఆ యువకునికి తెలుపబడెను. వారి కుటుంబ పరిస్థితులు మంచిగా లేకున్నను వారు పది వేల రూ॥ల చందా వ్రాయించిరి. ఇప్పుడిప్పుడే నీకు క్రొత్త ఉద్యోగము లభించినది, ఇంత చందా వ్రాయించకూడదు, తర్వాత ఇబ్బంది కలుగునని వారి బంధువులు నచ్చజెప్పిరి. మానవుడు పూర్తిగా ప్రయత్నించ నంత వరకు దేవదూతలు అతనిలో సంపూర్ణ శక్తి, బలము కలిగించరని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపినందున నాకు తోచినది నేను వ్రాయించితిని ఆ యువకుడు సమాధానమిచ్చెను. ఈ విషయము తర్వాత కొన్ని రోజులు మాత్రమే గడిచెను. వారికి మరో కంపనీలో ఉద్యోగము లభించినది. వారక్కడ నెలకు ఒక లక్ష 27 వేల రూ॥ల వేతనము పొందుతున్నారు. ఇది కూడ చందా శుభమని వారంటున్నారు.

కేరళ రాష్ట్ర ఇన్స్‌పెక్టర్ తహ్రీకె జదీద్ ఇట్లు వ్రాసిరి. వినమ్రులైన ఒక అహ్మదీ కరులాయి నివాసి తహ్రీకె జదీద్ ధన త్యాగములో చాలా ముందున్నారు. వారు 15 లక్షల చందా వ్రాయించిరి. కాని సంవత్సర మొత్తంలో రెండు లక్షలు మాత్రమే చెల్లించగలిగిరి. సమయము చాలా తక్కువుండెను. ఇంత చందా ఎలా చెల్లించాలని ఆందోళన చెందుతుండిరి. నాకు కూడ దుఆ కొరకు వ్రాసిరి. ఆర్థిక సంవత్సర చివరి తేదీ అయినందున ఏదో ఒక రకంగా చందా చెల్లించే అనుగ్రహము అల్లాహ్ తఆలా కలిగించాలని నాకు ఉత్తరము వ్రాసిరి. అనంతరం కొన్ని గంటలు గడవగానే ఒక భారీ నగదు వారి ఖాతాలో వచ్చిపడెను. తద్వారా వారు తమ చందా వాగ్దానము మేరకు చెల్లించడమే కాక ఇంకా పెద్ద నగదు అదనంగా కూడ చెల్లించిరి.

బెనిన్ రీజన్ నాతీ ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి. కతమ్‌పోతీ జమాఅత్‌లోని ఒక మిత్రునికి చందా తహ్రీకె జదీద్ గురించి తెలుపబడెను. కావున తక్షణమే వారు మూడు వేల సీఫా రూ॥ తీసి చెల్లించిరి. ముఅల్లిమ్ గారిట్లు

తెలిపిరి. ఇంత ఎక్కువగా పెంచి ఇవ్వడానికి గల కారణమేమిటని నేను ఆశ్చర్యానికి లోనైతిని. ఇందుకు ఆ మిత్రులు ఇట్లు సమాధానమిచ్చిరి. నేను చందాలో చాలా అలసత్వము ప్రదర్శిస్తాను. కావున ఇబ్బందులు పెరిగి పోతాయి. పంట కూడ మంచిగా రాదు. చందా వలన ఎంత శుభము కలుగుతుందో చూద్దామనే ఆలోచనతో నేను గతములో చివరిసారి చందా ఇచ్చినప్పుడు భావించితిని. చందా శుభముల వలన అల్లాహ్ తఆలా తెలియకుండానే సహకరించి, మన అవసరాలను పూర్తి చేస్తాడని నాకు అనుభవమైనది.

మాస్కో ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఇప్పుడు ప్రతి దేశములో త్యాగముల తార్వత అల్లాహ్ తన శుభముల దృశ్యములను చూపిస్తున్నాడు. ఉజ్బెకిస్తాన్‌లోని ఒక మిత్రుడు జాయిర్ గారికి చందా తహ్రీకె జదీద్ గురించి తెలుపబడెను. బదులుగా వారిట్లు తెలిపిరి. వారు ప్రస్తుతం ఉజ్బెకిస్తాన్‌లో ట్యాక్సి నడుపుతున్నారు. వారి భార్య దర్జీ పని చేస్తుంది. తమ ఆదాయమును మూడు భాగాలుగా విభజించి ఒక భాగము పిల్లల కొరకు రెండవ భాగము ఇంటి ఖర్చులకు మూడవ భాగము అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయు సూత్రమును ఇద్దరు భార్యాభర్తలు పాటిస్తున్నారు. ఈ విధంగా భార్యాభర్తలిద్దరు సంతృప్తికరమైన కుటుంబ జీవితము ఆనందముగా గడుపుతున్నారు. చందాలలో పాల్గొంటున్నప్పటి నుండి అల్లాహ్ తఆలా వారికి ప్రత్యేక శుభములు అందిస్తున్నాడు. వారి ఆదాయములో ఎంత శుభము కలిగినదనగా గతములో ఎన్నడు లేని ఆదాయము ఇప్పుడు వస్తుంది.

జర్మనీ జమాఅత్‌లోని ఒక మహిళ ఇట్లు వ్రాసిరి. నేను రెండు నెలల గర్భిణిగా వున్నప్పుడు ప్రతి నెల ఒక వంద యూరోల రూ॥లు నేను తహ్రీకె జదీద్‌లో చందా చెల్లిస్తానని చాలా దుఆ చేసి వాగ్దానము చేసితిని. ఏడు నెలలు తృప్తిగా గడిచినవి, ఇబ్బందులు తొలగిపోయినవి. అల్లాహ్ తఆలా కరుణించి కుమారుణ్ణి ప్రసాదించెను. ఇప్పటికి నేను అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానము ప్రకారము తహ్రీకె జదీద్‌లో ప్రతి నెల ఒక వంద యూరోలు చెల్లిస్తున్నాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచ ఐశ్వర్యములో మునిగి తేలుతున్న ఈ దేశములలో అల్లాహ్ తఆలా అహ్మదీయులను కరుణించి తన ఉనికిని చూటుకుంటున్నాడు. తద్వారా అహ్మదియ్యత్ వాస్తవికత, సత్యము కూడ అహ్మదీయులకు తెలుస్తున్నది.

ఇండోనేషియా అమీర్ గారిట్లు వ్రాస్తున్నారు. క్రొత్తగా చేరిన ఒక అహ్మదీకి తహ్రీకె జదీద్ చందా గురించి తెలుపబడెను. కావున వారు ఐదు లక్షల ఇండోనేషిన్ రూ॥లు చెల్లించుటకు వాగ్దానము చేసిరి. రమజాన్ నెలలో వారు ఆ నగదు చెల్లించిరి. దీని గురించి వారిట్లు తెలిపిరి. వారి ఒక బంధువు వారికి ఒక కవరు అందించిరి. కావున వారు సత్వరమే ఆ నగదును చందాలో చెల్లించిరి. అది మొత్తం 5 లక్షలుండెను.

పిల్లలో ఏర్పడిన భావన, విప్లవము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంఘములో కనిపించును. ఘానా ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. 9, 10 సంవత్సరముల బాలుడు కొంత నగదు తీసుకొని వచ్చి తహ్రీకె జదీద్‌లో చెల్లించెను. ప్రశ్నించగా అతడిట్లు బదులిచ్చెను. చందాకు డబ్బులివ్వాలని నేను తల్లిదండ్రులతో అడిగితిని. కాని ఏదో కారణంగా డబ్బులు నాకు లభించలేదు. కావున నేనొక దుకాణములో పనికి కుదిరి వచ్చిన నగదును చందాలో చెల్లించాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వీరి విశ్వాసము, ధనములో అల్లాహ్ తఆలా అనేక శుభములు కలిగించుగాక! ఇటువంటి అనగా కష్టించి, కూలీ పని చేసి లేదా అడవికి వెళ్ళి కట్టెలు కొట్టుకొచ్చి చందా చెల్లించు త్యాగ భావన ఇక్కడి పిల్లలలో వుండకపోవచ్చును. ఇక్కడి పరిస్థితులు మెరుగ్గా వున్నవి. నిస్సందేహంగా ఇక్కడ కూడ మంచి మంచి ఆదర్శములున్నవి. కొందరు పిల్లలు తమ స్వంత ఖర్చులకు లభించిన నగదు మొత్తం చెల్లించిరి. సంక్షిప్తముగా చెప్పాలంటే ప్రతి చోట అక్కడక్కడి పరిస్థితులను బట్టి వనియ, విధేయత ఉదాహరణలున్నవి. అల్లాహ్ తఆలా వీరిని వినయ, విధేయతలలో పెంచును గాక!

ఇప్పుడు నేను కొన్ని వివరములు తెలుపుతాను. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌నకు త్యాగములు సమర్పించు అనుగ్రహము కలిగించెను. అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలు లేనిదే ఇటువంటి త్యాగములు సమర్పించుట అసాధ్యము. అహ్మదీయుల హృదయములలో అల్లాహ్ తఆలాయే

ఆలోచన కలిపించును. ఇదే విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు నిదర్శనము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము తహ్రీకె జదీద్ 85వ సంవత్సరం అక్టోబర్ 31న ముగిసి 86వ సంవత్సరము ప్రారంభమైనది. ఈ సంవత్సరం తహ్రీకె జదీద్ ఆర్థిక సంవత్సరములో 13.6 మిలియన్ పౌండ్లు త్యాగము చేయు అనుగ్రహము లభించెను. ఈ వసూలు గత సంవత్సరం వసూలు కంటే 8 లక్షల 2 వేల పౌండ్లు అధికం.

ఇప్పుడు పూర్తి తరహా ప్రథమ స్థానం జర్మనీ పొందెను. ద్వితీయ స్థానములో పాకిస్తాన్ వుంది. అనంతరం ఇంగ్లాండ్. గతములో నేను పాకిస్తాన్‌ను మినహాయించేది. మొదటి స్థానము వారికుండేది. పాకిస్తాన్‌ను విడదీసి ఇతర దేశముల స్థానములను చెప్పేవాడిని. ఇప్పుడు దాని స్థానము ద్వితీయ స్థానమైనను ఇప్పుడు పది దేశముల వివరములు ఇప్పటికి కూడ ప్రస్తావింతును. (1) జర్మని ప్రథమ, (2) పాకిస్తాన్ ద్వితీయ, పాకిస్తాన్ తర్వాత (2) ద్వితీయ ఇంగ్లాండ్, (3) అమెరికా, (4) కెనడా, (5) భారత్, (6) మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, (7) ఇండోనేషియా, (8) ఆస్ట్రేలియా, (9) ఘానా, (10) మరల మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్.

పాకిస్తాన్‌తో సహా ప్రపంచములోని ఇతర దేశములలో కూడ పరిస్థితులు ఎంతో సంక్షభంగా వున్నను అల్లాహ్ తఆలా కృపానుసారము చందా పెరిగినది. స్థానిక కరెన్సీ ప్రకారము చందా పెంచుటలో మొదటి మూడు దేశములు ఇట్లున్నవి. (1) మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్‌తో పాటు (2) రెండవ స్థానములో భారత్ వుంది. ఇక్కడ చందా శాతంలో పెంపు ఏర్పడినది. అనంతరం కెనడా, జర్మనీ, ఇంగ్లాండ్, ఘానా, పాకిస్తాన్, ఇండోనేషియా, అమెరికా, ఆస్ట్రేలియా.

చందాదారుల సంఖ్య పెంచాలని గత కొన్ని సంవత్సరముల నుండి చెప్తున్నాను. ఇందుకు నగదు కంటే ఎక్కువ చందాదారులను చేర్చాలని టార్గెట్ విధించబడెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పటి వరకు పాల్గొను వారి సంఖ్య 18 లక్షల 27 వేల కంటే ఎక్కువే వుంది. ఒక లక్ష 12 వేల మంది ప్రస్తుత సంవత్సరములో చేరినారు. నూతన చందాదారులను పెంచుటలో చెప్పుకోదగ్గ పెద్ద జమాఅతులు ఇట్లు గలవు. బంగ్లా దేశ్, కెనడా, మలైషియా, భారత్, ఇండోనేషియా, జర్మని, ఇంగ్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా.

కేంద్ర రికార్డుల ప్రకారము దఫ్తరె అవ్వల్ చందాదారుల ఖాతాలన్ని అనగా 5927 మందిలో అల్లాహ్ తఆలా కృపానుసారము సజీవంగా వున్న 36 మంది తమ చందా స్వయంగా చెల్లిస్తున్నారు. మృతి చెందిన మిగతా చందాదారల ఖాతాలను వారి వారసులు, జమాఅత్ విధేయులు చెల్లిస్తున్నారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. త్యాగము చేయుటలో ఇండియా మొదటి పది జమాఅతులు ఇట్లు గలవు. (1) కరులాయి, (2) ఖాదియాన్, (3) పత్తపిరియం, (4) హైద్రాబాద్, (5) కోయంబత్తూర్, (6) పైంగాడి, (7) బెంగళూరు, (8) కాలికట్, (9) కోల్కత్త, (10) యాద్‌గీర్.

మొదటి పది రాష్ట్రములు. (1) కేరళ, (2) కర్ణాటక్, (3) తమిళనాడు, (4) తెలంగాణ, (5) జమ్ముకశ్మీర్, (6) ఒడిశా, (7) పంజాబ్, (8) బంగాల్, (9) ఢిల్లీ, (10) ఉత్తర ప్రదేశ్.

రాజకీయ, ఆర్థిక పరంగా కశ్మీర్ పరిస్థితులు కూడ చాలా ఆందోళనకరంగా వున్నవి. జమాఅతులు ఇక్కడ కూడ చాలా త్యాగములు సమర్పించినవి. త్యాగము చేయు వీరందరి కుటుంబము, ధనములో అల్లాహ్ తఆలా అనన్య శుభములు కలిగించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |